శ్రీరస్తు దేవాదాయ ధర్మాదాయ శాఖ శుభమస్తు

చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం

మోపిదేవి - 521 125, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా, ఫోన్ : 08671 - 257 240



## పవిత్రోత్సవ సహిత ఆషాడ కృత్తిక (ఆడి కృత్తిక)

## మహోత్సవ ఆహ్వాన శుభపత్రిక



**పవిత్రోత్సవము & ఆషాఢ కృత్తిక కార్యక్రమములు**

**ది. 16-7-2017 నుండి ది 19-7-2017 వరకు**

 



**భక్త మహాశయులారా !**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ హేమలంబ నామ సంవత్సర ఆషాఢ
బహుళ నవమి నుండి ఏకాదశి వరకు అనగా ది. **16-7-2017** ఆదివారం నుండి
ది. **19-7-2017** బుధవారం వరకు మోపిదేవి గ్రామములో వేంచేసియున్న
**శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి** వారి
దేవాలయము నందు "**పవిత్రోత్సవ**" కార్యక్రమములు
ది. **19-7-2017** బుధవారం స్వామి వారి జన్మ నక్షత్రం అయిన
"**ఆషాఢ కృత్తిక (ఆడి కృత్తిక)** సందర్భముగా శ్రీ స్వామి వారికి
**లక్ష బిల్వార్చన** మరియు శ్రీ వల్లీదేవసేనా అమ్మవార్లకు శాకాంబరీ
అలంకారములు అత్యంత వైభవోపేతముగా జరుపబడును.
కావున యావన్మంది భక్తులు శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను
దర్శించి తరించవలసినదిగా కోరుచున్నాము.

**ఆనువంశిక ధర్మకర్త**
చల్లపల్లి రాజా వంశీయులు

**ఎం. శారదా కుమారి**, B.A.
అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి,
మరియు వైదిక, పరిపాలనా సిబ్బంది

## కార్యక్రమ వివరములు

**ది. 16-7-2017** ఆదివారం బహుళ సప్తమి
**ఉదయం 8 గం. నుండి 12 గం. వరకు**
గోపూజ, సుప్రభాత సేవ, అభిషేక జల సంగ్రహణము
ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము
ఋత్విగ్వరణ, పంచగవ్య ప్రాశన, అఖండ స్థాపన,
వాస్తు మండపారాధన, సుబ్రహ్మణ్య మూలమంత్ర
అనుష్ఠానములు, మహానివేదన నీరాజన మంత్ర పుష్పములు
**సాయంత్రం 4 గం. నుండి రాత్రి 7 గం. వరకు**
వాస్తు హోమము, పర్యగ్నికరణము, అంకురారోపణ
ప్రధాన దేవతా సహిత సర్వతో భద్ర మండపారాధన,
పట్టు పవిత్రముల ఆసాదన, అధివాసములు,
చతుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగములు,

**ది. 17-7-2017** సోమవారం బహుళ అష్టమి
**ఉదయం 8 గం. నుండి 12 గం. వరకు**
గోపూజ, సుప్రభాత సేవ, నిత్యార్చన, నవకుంభారోపణం,
ఏకాదశ ద్రవ్యాభిషేకము, అన్నాభిషేకము, సుబ్రహ్మణ్య
మూల మంత్ర అనుష్ఠానములు మరియు హవనము,
మూల మూర్తులకు ఉత్సవ మూర్తులకు పట్టు పవిత్రముల
సమర్పణ, మహానివేదన నీరాజన మంత్రపుష్పములు
**సాయంత్రం 4 గం.ల నుండి రాత్రి 7 గం. వరకు**
ప్రదోషకాలార్చన, నిత్య హోమము, బలిహరణ, నీరాజన
మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద వినియోగము

**ది. 18-7-2017** మంగళవారం బహుళ నవమి, దశమి
**ఉదయం 8 గం. నుండి 1 గంట వరకు**
గోపూజ, సుప్రభాత సేవ, నిత్యార్చన, సుబ్రహ్మణ్య
మూల మంత్ర అనుష్ఠానములు మరియు హవనము
పూర్ణాహుతి, పవిత్ర జల ప్రోక్షణ
అనంతరం "శాంతి కళ్యాణము", వేదాశీర్వచనము.
ప్రతి రోజు సాయంత్రం గం. 6.30 ని॥లకు పంచహారతులు
నీరాజన మంత్ర పుష్పములు చతుర్వేద స్వస్తి
తీర్థప్రసాద వినియోగము జరుపబడును.

# ఆషాఢ కృత్తిక (ఆడి కృత్తిక) కార్యక్రమములు

ది. 19-7-2017 ఏకాదశి, బుధవారం ఉదయం 7 గం.లకు
తీర్థపు బిందె, ధ్వజస్తంభ పూజ, నందీశ్వర పూజ,
నాగపుట్ట పూజ.



**ఉదయం 8 గంటలకు :**
శ్రీ వల్లీ దేవసేనా అమ్మవార్లకు శాకాంబరి అలంకారము దేవాలయ ప్రాంగణము
నందు పండ్లు, కూరగాయలతో అలంకరించబడును. పండ్లు, కూరగాయలు
సమర్పించే భక్తులు ది. 18-7-2017 మధ్యాహ్నం వారికి
అందజేయవలసినదిగా కోరుచున్నాము



ఉదయం 9 గంటలకు " పాల కావడి ఉత్సవము"
(భక్తులచే పాలకావిళ్ళు శ్రీ స్వామి వారికి సమర్పించుట)

ఉదయం 9-30ని॥లకు విఘ్నేశ్వర పూజ, శ్రీవల్లీ దేవసేనా అమ్మవార్లకు
108 కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం.
చతుర్వేద పండితులు మరియు 11 మంది ఋత్విక్కులచే
మహాన్యాస పారాయణ స్వామి వారికి పంచామృతములు
వివిధ రకముల పండ్ల రసములతో
ఏకాదశ రుద్రాభిషేకములు, శాకంబరి అలంకారములు

**ఉదయం 11 గంటలకు**
ఆదికృత్తిక సందర్భముగా తమిళనాడు రాష్ట్రంలో
తిరుత్తణి, పళనీ లలో జరుగు **వేలోత్సవము**
ఈ దేవస్థానమునందు నూతనముగా ప్రవేశపెట్టబడినది.
సదరు వేలోత్సవము విశేషముగా జరుగును.



సాయంత్రం 3 గంటలకు " లక్ష బిల్వార్చన"
సాయంత్రం 4 గంటలకు " రుద్ర హోమం"
సాయంత్రం 5 గంటలకు " శాంతి కళ్యాణం"
సాయంత్రం 6 గంటలకు " మహానివేదన"
సాయంత్రం 6-30గం॥ పంచహారతులు, నీరాజన మంత్రపుష్పములు,
చతుర్వేద స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగము

ది. 19-7-2017 న జరుగు జన్మనక్షత్రం సందర్భముగా మహాన్యాస పూర్వక
రుద్రాభిషేకము, అష్టోత్తర శత కలశాభిషేకములు పాల్గొను వారు రూ॥ 1500లు మరియు
మధ్యాహ్నం జరుగు లక్ష బిల్వార్చన, శాంతి కళ్యాణము లో పాల్గొను భక్తులు రూ॥ 1500 లు
ది. 18-7-2017 మంగళవారం సాయంత్రం లోపు చెల్లించి రశీదు పొందవలెను